

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

- ఖమ్మం రూరల్ మండలం నుంచి ప్రజల చెంతకే మీ శీనన్నకు శ్రీకారం
- తొలి రోజు మొత్తం 19గ్రామాల్లో పర్యటన

2


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 19, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు చెయ్యండి

- కలెక్టర్ వీపీ గౌతమ్

2




KHAVYAA HOSPITALS కావ్య హాస్పిటల్స్

EMERGENCY & MULTISPECIALITY HOSPITAL ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్

H.No- 9-1-193/194, Pulipati Prasad Complex, Near Overbridge, Station Road, KHAMMAM.

ఇం.నెం. 9-1-193/194, పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్, ఓవర్‌బ్రిడ్జి ప్రక్కన, స్టేషన్ రోడ్, ఖమ్మం.

Dr. Kavyachand Yalamudi డా॥ కావ్యచంద్ యాలముడి

షుగర్, బి.పి., థైరాయిడ్, జనరల్ వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు

మాస్టర్ హెల్త్ చెకప్

MASTER HEALTH CHECKUP IN KHAMMAM

INVESTIGATIONS

FBS
Kidney Function Test
Uric acid
Creatinine
Blood urea
Thyroid Profile
T3
T4
TSH
Iron profile
Serum Calcium
Phosphorus
ESR
$HBA_1C$

Liver Function Test
Total bilirubin
Direct bilirubin
Indirect bilirubin
Total Protein
Albumin
Globulin
Protein A/G ratio
SGOT
SGPT
Alkaline phosphates
Complete Blood Picture
Haemoglobin
Total RBC count
Total WBC count
Differential count
Platelet count

Lipid Profile
Total cholesterol
HDL cholesterol
LDL cholesterol
VLDL cholesterol
Triglycerides

69 రకాల టెస్ట్‌లు
ప్రతి ఆదివారం
Every Sunday
Only 999/-

స్థలం: కావ్య హాస్పిటల్స్
సమయం: ఉ॥ 6 గం॥ల నుండి మ॥ 3 గం॥ల వరకు
చైర్మన్: రవీందర్ యాలముడి, 7013911469
Cell: 9704617383 9603202799 8886565498



ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

ది. 19-05-2024న సాయంత్రం 6 గం॥లకు, ఇందిరానగర్ సెంటర్, ఖమ్మం.

సీపీఎం ఖానాపురం హావేలి పార్టీ నూతన భవనం

కా॥ సత్తెనపల్లి రామకృష్ణ భవనం ప్రారంభోత్సవం




ముఖ్యఅతిథి : కా॥ తమ్మినేని వీరభద్రం గారు సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

భవన ప్రారంభకులు : కా॥ కె.కె. శైలజ టీచర్ కేరళ రాష్ట్ర శాసనసభ్యులు

సీపీఐ(ఎం) హావేలి పార్టీ నూతన భవనం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న ప్రజాప్రతినిధులకు నాయకులకు, పార్టీ కార్యకర్తలకు స్వాగతం... సుమాంజలులు




సీపీఐ(ఎం) ఖానాపురం(హా) కమిటి

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేరుగా ప్రజల చెంతకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలోని మారెమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజల వద్దకు వెళతారని తెలిపారు. పల్లెల్లోని నివాసాల వద్ద, ప్రధాన సెంటర్ లో గ్రామస్తులతో సమావేశమై.. సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 19 గ్రామాల్లో తొలిరోజు పర్యటన సాగుతుందని తెలిపారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు చెయ్యండి

- **కలెక్టర్ వీపీ గౌతమ్**




**ఖమ్మం కలెక్టరేట్, మే 18, కెరటం న్యూస్**

గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు, పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9 వ తేదీన నిర్వహించబడే టిజిపిఎస్సి గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటర్ ను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కోఆర్డినేటరు లు జాయింట్ కస్టోడియన్ గా ఉంటారని, వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని ఆయన అన్నారు. ప్రతి సెంటకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని, తహశీల్దార్ స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్క్వాడ్ గా, ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్, సెల్ ఫోన్స్ వెంట తీసుకు రాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో నిబంధనల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జిరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలు పరిశుభ్రంగా వుండేలా పారిశుధ్య చర్యలు పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ సెక్యూరిటీ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు రవాణా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండీషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీసు శాఖ పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం అర్హులైన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుందని, సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో రెండు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22 వ తేదీన హైదరాబాదు, కూకట్ పల్లి జేఎన్టీయూ కాంప్లెక్స్ లోని యు.జి.సి. ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9-00 గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని, 10=00 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని చైర్మన్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 18600 మంది అభ్యర్థుల కోసం 52 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించినట్లు, బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లాకు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతీ, జిల్లా రవాణా శాఖ అధికారిణి అఫ్రిన్ సిద్దిఖి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి. రాజకుమార్, ట్రాన్స్కో డి.ఇ. బాబురావు, ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎ. ఓ. అరుణ, సహాయ కోశాధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దల ప్రకాశమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మల్లు నందిని



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన 11వ వార్డ్ కౌన్సిలర్ గద్దల మాధురి భర్త గద్దల నాని తల్లి ప్రకాశమ్మ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్రా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతిమని మల్లు నందిని వారి ఇంటి దగ్గరికి వెళ్లి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబానికి భగవంతుడు అండగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యన్నం కోటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్,15 వార్డ్ కౌన్సిలర్ కోనా దనికుమార్, మోదుగు బాబు, కౌన్సిలర్ మొండి తోక నాగరాణి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మొండితోక సుధాకర్,గట్టిగుండె చంటి, దుబాస్ ఏసు, గద్దల కిరణ్,12వ డివిజన్ అధ్యక్షుడు గద్దల విజయ్,గద్దల రాజా, పుల్లూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా ఆశ్రమంలో రిషి బర్త్ డే అనాధలకు అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరం బల్లేపల్లి లోని మదర్ థెరిసా ఆశ్రమంలో గ్లోబల్ ఇన్స్టిట్యూషన్స్, గ్లోబల్ రిషి స్టడీ హాల్ డైరెక్టర్ వరికూటి మోహన్ తమ్ముడు రిషి బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సెలబ్రేషన్స్ ఇన్స్టిట్యూట్లో స్టడీ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఖమ్మం నగరంలోని మదర్ తెరిసా అనాధాశ్రమంలో నాన్ వెజ్ తో డిన్నర్ ఏర్పాటు చేయడం జరిగింది కావున పెద్దలు మోహన్ యొక్క శ్రేయోభిలాషులు అందరూ పెద్ద మనసుతో మోహన్ గ్లోబల్ ఇన్స్టిట్యూషన్స్ మరియు గ్లోబల్ ఎచ్ వర్సన్ గ్లోబల్ రిషి స్టడీ హాల్, కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎల్లయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు చిలకబత్తిని కనకయ్య, జర్నలిస్టు పాగ యోనా రిషి బర్తడే వేడుకల్లో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న రాకేష్ రెడ్డి





77,78,79,80

**వరంగల్ బ్యూరో, కెరటం న్యూస్:** వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. సిట్టింగ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం నల్లగొండ వరంగల్ జిల్లాలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్న రాకేష్ రెడ్డి... ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులను, ఎమ్మెల్యేలను, మాజీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, ఎంపీలను, మాజీ ఎంపీలను, జడ్పీ చైర్ పర్సన్ లను, అన్ని వర్గాల టిఆర్ఎస్ శ్రేణులను కలుస్తూ.. మార్నింగ్ వాక్ లో ఓటర్లను కలుస్తూ ఓట్ల వేటలో ముందడుగు వేశారు. శుక్రవారం ఖమ్మం, భద్రాద్రి జిల్లాలోని సత్తుపల్లి, మధిర, కొత్తగూడెం, పాలేరు, వైరా, ఖమ్మం, పినపాక, భద్రాచలం,



తదితర నియోజకవర్గాల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి ఆయా నియోజకవర్గ ఇన్చార్జిల సహకారంతో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలను కలియ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రధానంగా వరంగల్ లోని ఎన్ఆర్ గార్డెన్స్ లో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పరకాల నియోజకవర్గం గ్రాడ్యుయేట్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రాడ్యుయేట్స్ ఎన్నికల ను ఉద్దేశించి ప్రసంగించిన గౌరవ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి హన్మకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... రానున్న పట్టభద్రుల ఎన్నికల మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఈ కార్యక్రమంలో జనగాం శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి , కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రాడ్యుయేట్స్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**సురంశెట్టి కిషోర్**



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని సూరంశెట్టి కిషోర్ కోరారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూరంసెట్టి కిషోర్ మాట్లాడుతూ తెలంగాణలో నియంత పాలనను గద్దె దించేదాక కేసులు, జైళ్లకు భయపడకుండా ప్రజల కోసం కొట్లాడిన వ్యక్తి మల్లన్న అని పేర్కొన్నారు. మల్లన్నకే అత్యధిక ఓట్లు పడే విధంగా పార్టీ నాయకులు కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రులు మీయొక్క అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత కింద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, గాంధీ పదం అధ్యక్షుడు బోడెపుడి గోపి, సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, మొండి తోక సుధాకర్, మువ్వ వెంకయ్య బాబు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మోదుగు బాబు, బండారు నరసింహారావు, మహమ్మద్ రహీం, గడ్డం ప్రశాంత్, తుమ్మల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలి

- ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి
- ఎంఎల్సి ఎన్నికల్లో మల్లన్నకు మద్దతు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ, లక్ష్మణ్




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

విద్యా గుమ్మంగా భాసిల్లుతున్న ఖమ్మంజిల్లాలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. విద్యా రంగంలో ఆది నుంచి పేరెన్నిక గన్న ఖమ్మం పట్ల పాలక వర్గాలు వివక్ష ప్రదర్శిస్తున్నాయని వారు ఆరోపించారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని విద్యార్థుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటమాడిందన్నారు. బిజెపి –విద్యను కాషాయికరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని అందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తెచ్చిందని దీనిని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మణికంఠ రెడ్డి తెలిపారు.రేవంత్రెడ్డి ప్రభుత్వం –టెట్ పరీక్షా కేంద్రాల ఏర్పాటులో అభ్యర్థులను ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. దూర దూరంగా –పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. పట్టభద్రుల శాసన మండలి –ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు – ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల వసూళ్లపై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజుల నియంత్రణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యతరగతి ప్రజలను కొన్ని విద్యా సంస్థలు దోపిడీ చేస్తున్నాయని లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నియమాకాలు త్వరితగతిన పూర్తి చేయాలని, మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువకులతో పాలకులు చెలగాటమాడుతున్నారని ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం లేదన్నారు. యువత, విద్యార్థులను విస్మరించడమే బిఆర్ఎస్ ఓటమికి కారణమని లక్ష్మణ్ తెలిపారు. ఎంఎల్సి –ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మద్దతునిచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సతుకు ప్రవీణ్, రాష్ట్ర సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, –వెంకటేష్, జిల్లా నాయకులు మధు, శివ, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు 'కందాళ' దయాగుణం..

- నిరుపేదలకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే..
- రాజారాం గ్రామంలో 200గొర్రెలు మృతి
- గొర్రెకు రూ.1000 చొప్పున రూ.2లక్షలు అర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే



**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మరోసారి తనలోని దయా గుణాన్ని చాటుకున్నారు. జీవనాధారంగా ఉన్న గొర్రెలు చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. రాజకీయాలంటే ఓట్లు సీట్లు కాదని తన ప్రాంత ప్రజలను కుటుంబ సభ్యుల్లా కాపాడుకోవడమే రాజకీయ నాయకుని అసలు నైజం అని నిరూపించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల గడ్డి మందు తిని దాదాపు 200 పైన గొర్రెలు చనిపోయిన విషయాన్ని కందాళ ఉపేందర్ రెడ్డికి తెలియగానే వెంటనే స్పందించి బాధితులతో వీడియోకాల్ మాట్లాడి వారికి తక్షణ సహాయంగా ఒక్కో గొర్రెకు రూ.1000/– చొప్పున (సుమారుగా 2 లక్షల) రూపాయలు ప్రకటించి ప్రభుత్వం నుండి ఒత్తిడిచేసి సహాయం అందేవిధంగా చూస్తానని భవిష్యత్తులో అండాగా వుంటానని హామీ ఇచ్చారు.బాధిత కుటుంబాలు కందాళ ఉపేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాణాల మధుసుధన్ రెడ్డి,కొప్పుల ఉపేందర్ రెడ్డి, రంగాపురం బాలకృష్ణ గౌడ్, పేర్ల కొమరయ్య, సంపత్, గణేష్, నరేష్, బిక్షం,సైదులు, నాగయ్య, వేల్పుల మల్లయ్య, రవీందర్ రెడ్డి,గుండాల సైదులు,జంపాల రమేష్,మందుల ఎల్లయ్య,శ్రీరంగం దినేష్,సామా వినయ్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గుజ్జల ప్రేమానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమానంద రెడ్డి నిపట్టభద్రులందరూ కలిసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో మధిర నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమానంద రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. దేశంలో మోడీ హవా నడుస్తుందని మళ్లీ ప్రధానమంత్రిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయటం ఖాయమన్నారు ప్రపంచంలో భారతదేశాన్ని ఒక ఆర్థిక శక్తిగా నిలపడంలో మోడీ ముందు వరుసలో ఉన్నట్లు ఆయన తెలిపారు ఎమ్మెల్సీగా పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిలువేరు సాంబశివరావు, విజయరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు, పి రమేష్ లతోపాటు ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పిడుగు పడి రైతు మృతి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో పిడుగు పడి పొలం పనులు చేస్తున్న సంపసాల కృష్ణ (60)అనే రైతు మృతి చెందాడు. పిడుగు పడిన ప్రాంతంలో ఆరుగురు రైతులు ఉన్నారని వారికి గాయాలు అయినట్లు సమాచారం.

# రాంపురం పాకల ఏటి హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం శిలాఫలకాలపై పరిమితం



- **గార్ల మండల వైస్ ఎంపీపీ కట్టేబోయిన శ్రీనివాస్**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలం రాంపురం పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని చెప్పి గత కొంతకాలంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు నిరాహార దీక్షలు మొదలు నిరసన ఉద్యమాలతో మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గార్ల మండల వైస్ ఎంపీపీ కట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. పోరాటాల ఫలితంగా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాకాల ఏటి వద్ద శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా ఈనాటి వరకు కూడా బ్రిడ్జి పనులు ప్రారంభించకపోవడం దేనికి సంకేతం అని ఎన్నికలు వస్తున్నాయని చెప్పి ఎన్నికల్లో రాంపురం మద్దివంచ మొదలగు గ్రామాల్లో ఓట్లు దండుకోవడానికి శిలాఫలకాలు ఏర్పాటు చేశారని. బ్రిడ్జి నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని చెప్పి ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టారని ఇప్పటికైనా రాంపురం మద్దివంచ ప్రధాన సమస్య అయినటువంటి రాంపురం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం దానిమీద త్వరితగతిన పనులు ప్రారంభించాలని చెప్పి డిమాండ్ చేశారు. ఒకవేళ నిధులు మంజూరు అయ్యి ఉంటే టెండర్ ని పిలిచి పనులు ప్రారంభించాలని అన్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాకాల ఏటిపై శ్రద్ధ పెట్టి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,పళ్ళ కోటి,మాగం లోకేష్ ,ధరావత్ వీరన్న,ఎల్లంకి లాలు,సింగు రమేష్, వీరస్వామి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మీడియా మిత్రుల సమావేశం: ధనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఖమ్మం , వరంగల్ , నల్లగొండ, పట్ట భద్రుల ఏమ్మెల్సి ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్ట్ అభ్యర్థి తిన్మార్ మల్లన్న (చింత పండు నవీన్ ) గెలుపును కాంక్షిస్తూ రేపు ఆదివారం ఉదయం 9 గంటలకు మండల పరిధి లోని కృష్ణ తార పంక్షన్ హల్ లో స్థానిక ఎమ్మెల్యే కోర%శీ% కనకయ్య మీడియా సమావేశం కలదు కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, మండలం లోని పట్టభద్రులు. మండల కాంగ్రెస్ పార్టీ యువ కెరటాలు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ఎన్ఎస్ యుఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొని జయప్రదం



చేయగలరని ప్రార్ధన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దానియకుల రామారావు ఒక ప్రకటనలు తెలిపారు...

## అకాల వర్షాల దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలక మునుపు పారిశుద్ధ్య పనులు, వైద్య సేవలను విస్తరించాలి



- **గార్ల మండల కార్యదర్శి జీ.సక్రు సిపిఐ ఎమ్ ల్ యన్డి**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** శనివారం గార్ల మండలంలోని అంజనాపురం లో జరిగిన యువకుల సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు మాట్లాడుతూ, రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని గ్రామాలన్నీ బురదమయమై, మురుగు వాసన వస్తున్నాయని తద్వారా ప్రజలకు అంటువ్యాధులు, విష జ్వరాలు గానీ ప్రబలకుండా స్థానిక గ్రామపంచాయతీల సిబ్బంది వారు తక్షణం పారిశుద్ధ్య పనులను చేపట్టాలని అలాగే వైద్యశాఖ వారు ఆరోగ్య,అవగాహన శిబిరాలను,డ్రైడే శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన కోరారు. ఈ యువతా సదస్సులో ఎం .బావ సింగ్ రవి. భీముడు తేజస్ .రాకేష్ .భారత్ నాగు తదితరులు పాల్గొన్నారు

# అదనపు ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

- **కందునూరి శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి**




**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండల కేంద్రం లో ప్రజల సౌకర్యార్థం అదనపు ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేయాలని సిపిఎం అధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట అందోళన, తహశీల్దారు రవీందర్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు భూక్య హరి నాయక్, మండల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, బి.లోకేశ్వరావు, జె.సత్యం, కె.రామకృష్ణ, జి.వీరభద్రం,ఎస్.నాగరాజు, టి.నాగేశ్వరరావు, వీ.వీరభద్రం,బుజ్జీ,వీరన్న,ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.